**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)**
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ. పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు
అన్ని జిల్లాల పధక సంచాలకులకు,
పధక అధికారి వి.యం.సి. వారికి

Lr.Roc.No.256/2012/C2/, Dated: 06.2017.

ఆర్యా,

విషయం:- మెప్మా- జీవనోపాధుల విభాగము — అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను ఆడిట్ చేయంచడం కొరకు — మార్గ దర్శకాలు జారిచేయుట గురించి.

సూచిక:- Lr.Roc.No.8248/MEPMA/2017/F, Dated: 30.05.2017.

*****

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పనిచేయుచున్న 110 పట్టణాలలో 58 అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చెయ్యడం జరిగింది. వీటి ద్వారా బ్రాండెడ్ మందులను అతి తక్కువ ధరలకే పేద ప్రజలకు అందజేయటం జరుగుతుంది. ఈ జనరిక్ మందుల షాపులన్ని జనవరి 2016 సం. నుండి నడుస్తున్నాయి. కానీ ఇందులో కొన్ని మందుల షాపులలో సేల్స్ బాగాజరిగి లాభాల బాటలో నడుస్తున్నాయి. కొన్ని షాపులు ఆశించినంతగా సేల్స్ జరగటం లేదు, నష్టాలలో వున్నాయి .

కనుక మెప్మా హెడ్ ఆఫీసు, ఫైనాన్స్ విభాగంము వారు రాష్ట్రస్థాయిలో ఎంపానల్ చేసిన ఆడిటర్స్ ద్వారా రాష్ట్రంలోవున్న 58 అన్నా సంజీవని జనరిక్ మందుల షాపులను జూన్ నెల 15వ తేది నుంచి 25వ తేది వరకు ఆడిట్ చేయించవలెనని నిర్ణయించడం జరిగింది.

ఆడిటర్స్ తనిఖీ చేయవలసిన వివరాలు:

1. స్టాక్ రిజిస్టర్
2. సేల్స్ రిజిస్టర్
3. కాష్ బుక్
4. రిసీట్స్ & ఓచర్స్
5. మందులు - స్టాక్ రిజిస్టర్ (మందుల స్టాక్ వెరిఫికేషన్)
6. సేల్స్ రిపోర్ట్ — ఆన్ లైన్ రిపోర్ట్

| క్రమ. సంఖ్య | ఆడిట్ ఫరమ్ | కేటాయించిన జిల్లాలు | అన్నా సంజీవని జనరిక్ మందుల షాపుల సంఖ్య | ఆడిట్ జరిపే తేదీలు |
|---|---|---|---|---|
| 1. | ఎస్. జి. రావు అసోసియేట్స్ | శ్రీకాకుళం, విజయనగరం, జి.వి.యం.సి., తూ.గో., ప.గో., క్రిష్ణ మరియు వి.యం.సి. | 28 | 15/06/2017 నుండి 25/06/2017 వరకు |
| 2. | యస్. యస్. వి. యం./ హరి క్రిష్ణ & కో. | చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, కడప, కర్నూల్ మరియు గుంటూరు. | 30 | 15/06/2017 నుండి 25/06/2017 వరకు |

**రిసోర్స్ ఫీజు చెల్లింపు వివరాలు:**

ఒక్కొక్క జనరిక్ మందుల షాపు ఆడిట్ చేసినందుకు గాను రిసోర్స్ ఫీజు రూ 500/- చొప్పున ఎవరయితే షాప్ పెట్టారో (SHG/SLF/ TLF) వారు ఆడిట్ పూర్తి అయిన రిపోర్ట్ సబ్ మిట్ చేసిన వెంటనే ఆడిటర్స్ కు ఫీజు చెల్లించవలెను.

కనుక ప్రాజెక్ట్ డైరెక్టర్లు అందరు జూన్ 15 వ తేది లోపు ప్రతి జనరిక్ షాపు లో పుస్తకాలను తనిఖీ చేసి అప్ డేట్ చేపించి ఆడిట్ చేయటానికి అనుకూలంగా రెడిచేసి వుంచే బాధ్యత DMC(LH) లకు అప్పగించవలెను. ప్రతి పట్టణ సమాఖ్య/ స్లం సమాఖ్య/ సంఘము ఎవరయితే జనరిక్ మందుల షాపు మేనేజ్ చేస్తున్నారో అట్టి SHG/SLF/ TLF కు అడిటర్స్ వచ్చి ఆడిట్ చేయుటకు తగిన సహకారము అందించవలెనని మరియు పుస్తకాలు అన్ని అప్ డేట్ చేసి సిద్ధము చేసుకోవలె అని తెలుపవలెను.

ప్రాజెక్ట్ డైరెక్టర్లు అందరు 15/06/2017 నుండి 25/06/2017 వరకు ఫైనాన్స్ విభాగము నుంచి పంపిన అడిటర్స్ ద్వారా అన్ని అన్నా సంజీవని మందుల షాపులను ఆడిట్ చేయించి రిపోర్టులను హెడ్ ఆఫీసుకు జూన్ 30వ తేది లోపు పంపవలెను.

(మిషన్ డైరెక్టర్ వారి ఆమోదము కలదు)

భవదీయ

For మిషన్ డైరెక్టర్

మెప్మా , గుంటూరు,

ఆంధ్ర ప్రదేశ్.

ప్రతి పట్టణ సమాఖ్య వారికీ తగు చర్యలు నిమిత్తం.